neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 సోమవారం 06 - ఏప్రిల్ - 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

## సదాశివపేట మార్కెట్ లో హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**కార్మికులకు కూలి రేట్లు పెంచాలి.ఈఎస్ఐ,పిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు కల్పించారు.**

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. ప్రవీణ్ కుమార్...**

సదాశివపేట, ఏప్రిల్ 05, నీలగిరి వార్త

:సదాశివ పేట వ్యవసాయ మార్కెట్ లో నిత్యం హమాలీలా పనిచేస్తున్న హమాలీ కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని సరైన కూలీ అందడం లేదని. అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులకు యూనిఫామ్ ఈఎస్ఐ,పిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని పెరిగిన ధరలుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుట్టు వని ఆయన అన్నారు .రాత్రి, పగలు లేకుండా మార్కెట్లో పనిచేస్తున్న పనికి తగ్గట్టు ఫలితం రావడం లేదన్నారు. అందరికీ డ్రస్సులు కనీస సౌకర్యాలు కల్పించి కార్మికులకు అందరికీ కూలి రేట్లు పెంచాలని ప్రతి కార్మికుని లైసెన్స్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## కృపా ప్రార్థన మందిరంలో ఈస్టర్ వేడుకలు

నూతనకల్, ఏప్రిల్ 05, నీలగిరి వార్త

:నూతనకల్ మండలం పెదనేమిల గ్రామంలో ఆదివారం కృప ప్రార్థన మందిరంలో కాసోజు విజయలక్ష్మీ అశోకచారి ఆధ్వర్యంలో పాస్టర్ కంటి పూడి నరేష్ ప్రార్థన శ్లోకంతో సంఘము సభ్యులు అందరి ప్రార్థనలతో ఈస్టర్ పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి. భక్తి శ్రద్ధలతో, పాటలతో, వాయిద్యాలతో దేవుని వాక్యంతో గణంగా నిర్వహించారు. ప్రజలు అందరూ శాంతి, సుఖ సంతోషలతో కలిసి మెలిసి సమాఖ్యత భావంతో జీవించాలని సందేశం ఇచ్చారు. ఈ ప్రార్థనలో సంఘం సభ్యులు, గ్రామస్తులు, గోడిశాల బిక్షపతి, ముప్పిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు..భక్తాంజనేయ స్వామి అభయం ప్రజలందరిపై ఉండాలి

**-మెట్ పల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, నీలగిరి వార్త

శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు..భక్తాంజనేయ స్వామి అభయం ప్రజలందరిపై ఉండాలని మెట్టుపల్లి గ్రామ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ తన ఆరాధ్య దైవాలను వేడుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఆయన మెట్టుపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ సహిత శ్రీకృష్ణ పరమాత్మ ఉత్సవా కళ్యాణ విగ్రహాలకు చర ప్రతిష్ట అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలని..ఆ భక్తాంజనేయ స్వామి అభయంతో ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో, కుటుంబ సభ్యులతో ఎలాంటి కలహాలు లేకుండా కలిసిమెలిసి హాయిగా నిండు నూరేళ్లు బతకాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద సుధాకర్, దేవాలయ కమిటీ గౌరవ సభ్యులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యార సమ్మయ్య, వార్డు సభ్యులు దర్శనాల రవీందర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బాబూజీ ఆశయాలు అందరికీ ఆదర్శం పొలాస నరేందర్ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త, సమానత్వ వాది, మాజీ ఉప ప్రధాన మంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ బీసీ నేత, మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబూజీ జీవితం దేశానికి ఆదర్శమని, దళితులు, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని అన్నారు. పేదరికంలో పుట్టి, తన శ్రమ, పట్టుదలతో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్ రామ్ సమాజానికి మార్గదర్శకుడని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, బాబూజీ ఆశయాలు, సిద్ధాంతాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కొనసాగించాలని పొలాస నరేందర్ కోరారు.




# సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలని కృషి చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్.











## టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05: నీలగిరి వార్త

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతూస్ పంకాజ్, మున్సిపల్ కమిషనర్ కూన వనిత, బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐ ఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచి కులవివేక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోచ్చని, విద్యార్థులు కృషిచేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగం స్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుందని అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు చదివినగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు సామాజిక న్యాయం కోసం జీవితాన్ని ఎంకతం చేసిన మహానీయుడని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారికి సద్వినియోగం చేసుకునేలా చూడాలని సంఘాల ప్రతినిధులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరదోషి పంకాజ్ మాట్లాడుతూ, జగ్జీవన్ స్వతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయ సాధకుడని దళిత హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశాభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, అదనం కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సారధి కళాకారుల పాటలు ఆవుతులను అలరించాయి. విద్యార్థుల ప్రతిభ లకు బహుమతులు అందజేశారు.

# అణగారినవర్గాల ఆశ జ్యోతి డాక్టర్, బాబు జగ్జీవన్ రామ్.





## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05: నీలగిరి వార్త

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా ఆదివారం జరుపుకున్నారు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జగ్జీవన్ రామ్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, వర్ణ వివేక్షకు వ్యతిరేకంగా పోరాడిన తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ అన్నారు. రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టిన మహనీయులన్నారు. దళిత బహుజన వర్గాల కోసం రాజకీయాల్లో సామాజిక న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. అన్నగారిన వర్గాల సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని కోరారు. చిన్నతనం నుంచి ఆయన అడుగుజాడల్లో నడిచిన వారందరూ పెద్దవారైపోయారని ఇలాంటిప్పుడు యువత ఆయన చెప్పినటువంటి నడవడికతో ఆయన మాటల్లో ఆయన చేసినటువంటి చిన్నతనం నుంచి చాలా కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, మరియు పల్లె సంజీవయ్య, న్యాయవాది రామారావు, జిల్లా నాయకులు అందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన.

## వరంగల్ కొత్తవాడ చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం కొత్తవాడ చెందిన చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. చేనేత పరిశ్రమకు సంబంధించిన బెడ్ షీట్లు కార్పెట్లు తదితర వస్తువులు టెండర్ ద్వారా కాకుండా నేరుగా నేరుగా సొసైటీల నుండి కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నదని, చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, కార్యదర్శి గోరంటల రాజు, చేనేత సొసైటీ ప్రతినిధులు, ఎలగం భద్రయ్య, మెరుగు చిన్న కొమురయ్య, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, దువ్వెల రాజేందర్, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు ల, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసులు దాడి...

## పదిమంది అరెస్ట్, రూ 1.41 నగదు, 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం...

**మంత్రాలయం,ఏప్రిల్ 5 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని సింగరాజనహళ్లిలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో మంత్రాలయం సీఐ రామానుజులు, మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ మరియు తమ సిబ్బందితో మెరుపు దాడులు చేశారు. ఈ దాడులలో పదిమందిని పట్టుకొని వారి దగ్గర నుండి రూ 1.41 నగదును మరియు ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకునీ వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం సిఐ రామానుజులు మాట్లాడుతూ పేకాట ఆడడం నేరమని వారి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు తెలిపారు.



# ఐ పంగిడిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో అరుంధతి యూత్ అగ్గ ఆధ్వర్యంలోభారతదేశ మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమం లో నవభారత్ నిర్మాణంలోనూ ప్రత్యేకమైన పాత్ర పోషించిన స్వాతంత్రోద్యమ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు గ్రామం లో ఆదివారంఘనంగా జరిగాయి. పంగిడి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాని కి జనసేన సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ నాయకులు అభిమానులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. , కేక్ కట్ చేశారు. చౌటుపల్లి శివ మాట్లాడుతూ దళిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని దారపోసిన మహానీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన పోరాటాలు ఆయన జీవిత గాధను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో, అగ్గ యూత్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డివిఎల్ ప్రసాద్ పేపకాయల వీరన్న ఉంగరాల సతీష్ , చౌటిపల్లి రాంబాబు , తెలగరెడ్డి గణేష్ గ్రామ ప్రజలుపాల్గున్నారు



# గొప్ప సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి సామాజిక సమానత్వం దళితుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని టిడిపి యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర అన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి ఆధ్వర్యంలో ఆదివారంఘనంగా జరిగాయి. నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి కేకుకట్ చేశారు. టిడిపి యువ గళం నాయకులు మాట్లాడుతూభారతదేశ మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమం లో నవభారత్ నిర్మాణంలోనూ ప్రత్యేకమైన పాత్ర పోషించిన స్వాతంత్రోద్యమ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన చేసిన పోరాటాలు జీవిత గాధను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి లక్ష్మణ్ రావు, కూచిపూడి గణేష్, వీరమళ్ళ బంగారం, కాట్రాజుల బంగార్రాజు, బొట్టా ప్రసాద్, ఉప్పె శివ పాల్గుణగా అరుందతి పేట నుండి కొడమంచిలి బంగారియ్య, బొచ్చు శ్రీను, గెడ్డం పండు, బొచ్చు విజయ కుమార్, చిడిపి రమేష్, కౌలురి ప్రసాద్ భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య ఉద్యమం లో నవభారత్ నిర్మాణంలోనూ ప్రత్యేకమైన పాత్ర పోషించిన స్వాతంత్రోద్యమ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు గ్రామం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారంఘనంగా జరిగాయి. పంగిడి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాని కి కూటమి నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. , నాయకులు మాట్లాడుతూ దళిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని దారపోసిన మహానీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన పోరాటాలు ఆయన జీవిత గాధను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మనెల్లి వెంకట్రావు కొడమంచిలి నాగమణి ముప్పిడి సీత కూటమి నాయకులు జొన్న బాలకృష్ణ కొప్పాక విజయ్ కుమార్ పెరుగు పోతురాజు వాసిరెడ్డి వెంకటేష్ బొల్లా నాగరాజు పెరుగు శివ మడిచెర్ల నాగరాజు చౌటుపల్లి వీర్రాజు సిద్ధ గాని రాంబాబు జొన్నకూటి గంగాజలం బెజవాడ గోవిందరాజు బొల్లా ముసలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

## కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు చిర్ర రాజు గౌడ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, నీలగిరి వార్త**

నవ భారత నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం హన్మకొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాబూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిర్ర రాజు గౌడ్ మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన నేత కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. “సమానత్వం లేని స్వేచ్ఛ అర్థరహితం” అని నమ్మిన బాబూజీ, అంటరానితనం మరియు కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషించిన కీలక పాత్రను రాజు గౌడ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో ‘హరిత విప్లవం’ విజయవంతం కావడానికి, ఆహార ధాన్యాల కొరత తీర్చి, దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. అలాగే, 1971 భారత్–పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన ప్రదర్శించిన వ్యూహచతురతను గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన కనీస వేతనాలు, పీఎఫ్, బోనస్ చట్టాలు నేటికీ కోట్లాది మందికి రక్షణ కవచాలుగా ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఒక ఎత్తయితే..మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడం మరో ఎత్తు అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల యువత ఉన్నత చదువులు చదవడమే కాకుండా, కార్పొరేట్ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాబూజీ క్రమశిక్షణ, దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, స్వేచ్ఛా సమానత్వాలు వెల్లివిరిసే సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని చిర్ర రాజు గౌడ్ స్పష్టం చేశారు.



# సీఎం రేవంత్ రెడ్డిని దూషించిన ప్రతాప్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

## సీఎం రేవంత్ రెడ్డి నుండి లబ్ధి పొందిన వంటేరు గతాన్ని మరవడం సిగ్గుచేటు

## రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ వైరల్ చేసిన ప్రతాప్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

**గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 05, నీలగిరి వార్త**

కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో తాము ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ ప్రతాప్ రెడ్డి వైరల్ చేయడాన్ని నిరసిస్తూ గజ్వేల్, కొండపాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పట్ల అగౌరవంగా మాట్లాడడంతో పాటు ఆయన చిత్రపటాన్ని అగౌరవ పరుస్తూ విసిరే ప్రయత్నం చేయగా, ఆయన ఏ హోదాలో తొలగించారని నిలదీశారు. టిడిపి హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం ఆయనను దూషించడం తిన్నింటి వాసాలు లెక్కించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ లో చేరిన ప్రతాప్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కిన విషయాన్ని మరిచినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కేసీఆర్, హరీష్ రావులను తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించిన వంటేరు ప్రతాప్ రెడ్డి వారి చంకనే చేరి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందని అన్నారు. అంతేకాకుండా గతాన్ని మరిచిన ప్రతాప్ రెడ్డి మూడుసార్లు ఓటమి చెంది రూ కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న ఆయన అవినీతి, అక్రమాలను త్వరలోనే బహిర్గతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభియాన్ చైర్మన్ నర్సింహ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ షరీఫ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డాక్టర్ వహీద్, సమీర్, అస్గర్, కరుణాకర్ రెడ్డి, మహేష్, కోడకండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.



## నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మల్కాజ్గిరి నీలగిరి వార్త

స్థానిక అంబేద్కర్ భవన్‌లో బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎస్‌సిఆర్‌పి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సొసైటీ సభ్యులు మాట్లాడుతూ... భారతదేశ అభివృద్ధికి, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ రక్షణ మంత్రిగా, ఉపప్రధానిగా ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమాలు పాల్గొన్న పగిడిపల్లి శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, ఎలిమేల జ్ఞానేశ్వర్, ఏ ఎస్ లక్ష్మణరావు, ఎమ్మార్ సుధాకర్, జిఎం రమేష్,జంగిలి శివకుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి.

మల్కాజ్గిరి నీలగిరి వార్త

మేడ్చల్ జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో నెలకొన్న మౌలిక సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అహ్మద్‌గూడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తీసుకెళ్లారు. డిగ్నిటీ హౌసింగ్‌లో నివసిస్తున్న పేదలు ఎదుర్కొంటున్న ఎస్ టి పి , లిఫ్ట్ మెయింటెనెన్స్ ( ఏఎంసి ), డీజీ సెట్లు మరియు భవనాల పగుళ్ల గురించి ఎంపీకి వివరించారు. కొల్లూర్ కాలనీకి మెయింటెనెన్స్ నిధులు కేటాయించిన ప్రభుత్వం, మేడ్చల్ జిల్లా పట్ల ఎందుకు వివక్ష చూపుతోందని జేఏసీ సభ్యులు ప్రశ్నించారు.
సమస్యలపై ఇప్పటికే అధికారులతో చర్చించానని తెలిపిన ఈటల రాజేందర్.. మరోమారు ఉన్నతాధికారులతో మాట్లాడి మేడ్చల్ జిల్లా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్, శ్రీనివాస్, వినోద్ కుమార్, దుర్గాప్రసాద్, ఆరిఫ్, పాషా, నీలిమ, కుమార్, అనిల్, శ్యామ్ గుప్తా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## జనప్రియ నగర్ ఫేజ్ 1లో ప్రజా సమస్యలపై బి ఆర్ ఎస్ పాదయాత్ర..

హఫీజ్ పేట్ నీలగిరి వార్త ..

హాఫీజ్ పెట్ డివిజన్ జనప్రియ నగర్ ఫేజ్ 1 లో కాలనీ అసోసియేషన్ వారితో కలిసి ప్రజా సమస్యలపై హాఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ వారు పలు సమస్యలపై లిఖితపూర్వకముగా నిమ్మల రామకృష్ణ గౌడ్ కి అందజేయడం జరిగింది..అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కాలనీ అసోసియేషన్ వారికి నాయకులు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ తో పాటు సీనియర్ నాయకులు వాల హరీష్ రావు,మిద్దెల మల్లారెడ్డి, జమీర్, సాబర్ ,బాబుమోహన్ మల్లేష్, రాజు,మెహరాజ్,గౌతమ్, ఆకాష్ మరియూ కాలనీ అధ్యక్షులు జయసూర్య తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులా? కేసులకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు భయపడేది లేదు

### బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రవి యాదవ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



: ప్రజల సమస్యలు లేవనెత్తితే తమ పై కేసులు పెడతారా అని, కేసులు అందుకు భయపడేది బీఆర్ఎస్ పార్టీ కాదని శేరిలింగంపల్లి నాయకులు మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పై కొన్ని ఆరోపణలు చేసిన నేపథ్యంలో రవి యాదవ్ పై, స్థానిక ఎమ్మెల్యే గాంధీ చేసిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ సీఐ ఇచ్చిన సమన్లు మేరకు రవి యాదవ్ పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. అనంతరం బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం లీగల్ నోటీసు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ మార్పును ప్రశ్నిచడం, తవ్విన రోడ్లు మరమ్మత్తులు చేయకుండా వదలడం ను ప్రశ్నిస్తే నేరమా ? దానికే కేసులు పెడుతారా ? అని ప్రశ్నించారు. ప్రజల సౌకర్యాల గురించి మాట్లాడొద్దా, ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెడతారా..?ఒక్క కేసు పెడితే భయపడబోమనీ పేర్కొన్నారు. మేము భయపడే వాళ్లం కాదనీ,ఎంత కేసులు పెట్టినా ప్రజల సమస్యలపై మా పోరాటం ఆగదుని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం కాంగ్రెస్ నాయకులకు పని అయిందనీ. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు," అని ఆరోపించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ కు మద్దతుగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, గోపురాజు శ్రీనివాస్ రావు, నిమ్మల రామక్రిష్ణ గౌడ్, రోజా కలిదిండి. రవీందర్ యాదవ్, విజయ్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్. కార్తికేయ, శ్రీకాంత్, అనిల్ రెడ్డి, కె.ఎన్. రాములు, మల్లేష్, జాకిర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త .


. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో వినాయక మండప వేదిక వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ భావితరాలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్, సీతారాం, నరేందర్, యాదగిరి, గోపాల్, జ్ఞానేశ్వర్, భరత్, రాజు, వినోద్ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు



## మియాపూర్‌లో ఎమ్మెల్యే గాంధీ చే చలివేంద్రం ప్రారంభోత్సవం..

మియాపూర్ నీలగిరి వార్త..

భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ముఖ్యఅతిథిగా విచ్చేసిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే చైర్మన్ అరికెపూడి గాంధీఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మియాపూర్ డివిజన్ పరిధిలోని రాజారామ్ కాలనీలో రఘునాథ్ రావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ , బాలింగ్ గౌతమ్ గౌడ్ లు ముఖ్యఅతిథిలు గా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి శ్రీకాంత్, శ్రీనివాస్ యాదవ్ ,చంద్రకాంత్ పాల్గొన్నారు. అనంతరం భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి 118వ జయంతిని పురస్కరించుకుని, ఎమ్మెల్యే వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రఘునాథ్ రావు ని అభినందించారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఈ కఠినమైన ఎండల్లో ప్రజలకే కాకుండా, మూగజీవాలకు మరియు పక్షులకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రాజారామ్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్‌కు 'భారతరత్న' ఇవ్వాలి: మల్కాజిగిరిలో దళిత నాయకుల డిమాండ్

మల్కాజిగిరి (నీలగిరి వార్త):

దేశానికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ కృషిని గుర్తించి, ఆయనకు అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రకటించాలని దళిత సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జిల్లా చింతల్ బస్తీలోని మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ?కార్యక్రమ విశేషాలు:?స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజల్ హైమద్, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. ?ప్రముఖుల ప్రసంగాలు:?అడిషనల్ కలెక్టర్ ఫైజల్ హైమద్: "మహనీయుల స్ఫూర్తిని కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, వారి ఆశయాలను నిత్యం స్మరించుకోవాలి. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ఏ ఒక్క కులానికో పరిమితం కాదు, వారు యావత్ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారు. విద్యార్థులు ప్రభుత్వ విదేశీ విద్యా నిధిని సద్వినియోగం చేసుకోవాలి."?ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి: "అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు చేరినప్పుడే ప్రజాప్రతినిధిగా నాకు సంతృప్తి కలుగుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై ప్రజాసంఘాలు అప్రమత్తంగా ఉండి ప్రశ్నించాలి. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై అట్రాసిటీ కేసులు పెట్టడానికి కూడా వెనుకాడొద్దు."
?తిప్పారపు లక్ష్మణ్ మాదిగ (ఎమ్మార్పీఎస్): "దశాబ్దాల పాటు పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు సేవ చేసిన జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి. ఇటువంటి అధికారిక కార్యక్రమాలకు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడం విచారకరం. దళితుల సమస్యలు వినని నాయకులను ప్రజలు పక్కన పెడతారని గుర్తించాలి."
?కేశపాగ రామచందర్ (ఎంఎస్పీ): "జిల్లాలో జయంతి ఉత్సవాలు నిర్వహించేటప్పుడు దళిత సంఘాలతో ముందస్తు సమావేశాలు ఏర్పాటు చేయాలి. మల్కాజిగిరిలో మాదిగ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదు. మానిటరింగ్ కమిటీల్లో కూడా మాకు చోటు కల్పించాలి."



## ఏప్రిల్ 19న షాద్‌నగర్‌లో భారీ 'హిందూ సమ్మేళనం'

- హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా బెజుగం రమేష్ ఎన్నిక
- ఏర్పాట్లపై శివ మారుతి బస్తీ సభ్యుల కీలక సమావేశం

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్‌నగర్, ఏప్రిల్ 5:హిందూ ధర్మ పరిరక్షణ మరియు ఐక్యత లక్ష్యంగా ఏప్రిల్ 19వ తేదీన షాద్‌నగర్ పట్టణంలో భారీ 'హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు శివ మారుతి బస్తీ నిర్వాహకులు ప్రకటించారు. ఆదివారం జరిగిన సమితి సభ్యుల సమావేశంలో కార్యక్రమ రూపకల్పన మరియు కమిటీ ఎన్నికపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
?నూతన కమిటీ ఎన్నిక:ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హిందూ సమ్మేళన సమితి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షులుగా బెజుగం రమేష్, కార్యదర్శిగా అయ్యబాయి ఆంజనేయులు, మరియు కోశాధికారిగా సోమ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ?కార్యక్రమ వివరాలు:వచ్చే ఏప్రిల్ 19వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు స్థానిక ఏబీ కన్వెన్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ సమ్మేళనంలో ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు:?హిందూ ఐక్యత: కుల, విభేదాలు వీడి హిందువులందరినీ ఏకం చేయడం.?సంస్కృతి పరిరక్షణ: యువతకు హైందవ సంస్కృతీ, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం.?ఆధ్యాత్మిక చైతన్యం: ప్రముఖ స్వామీజీలు, పండితులచే ప్రవచనాలు మరియు ధర్మ ప్రచారం.?సామాజిక స్పృహ: సమాజం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించి దిశానిర్దేశం చేయడం.?సమావేశం అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ ఉనికిని చాటిచెప్పేలా, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా ఈ కార్యక్రమ స్వరూపం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బస్తీ ప్రముఖులు, సమితి సభ్యులు మరియు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భెల్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఈడీ వై. శ్రీనివాసరావు

పఠాన్చేరు, ఏప్రిల్ 5,నీలగిరి వార్త..

భెల్‌లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్షిప్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు ర్ సంధ్యాకర్, సెలబ్రేషన్ కమిటీ చైర్మన్ బిగన్న, అధికార యూనియన్ ప్రధాన కార్యదర్శి వినోద్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు రహమాన్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్, హరి సింగ్, నాగమోహన్, రవికిరణ్ గౌడ్, ఏసుదాస్, హరీష్ బాబు తదితరులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట::**

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్)లో జిల్లా వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మండల పార్టీ అద్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు ఎలిమినేటి అభినయ్,పార్టి కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, జహీర్, కుంభం రాజేందర్, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, నాయకులు వేములకొండ పద్మ, పందిరి మల్లేష్, గడ్డం వెంకన్న, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట-**

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుబాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కటింగ్ చేశారు. ఈ సందర్భముగా నిండు నూరెండ్లు చల్లగా ఉండాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కాంగ్రెస్ నాయకులు నిమ్మల వెంకన్న మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం ఎక్స్ రోడ్ లో ఘనంగా సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్డు ఫ్లై ఓవర్ కింద 19 వార్డు కాంగ్రెస్ నాయకులు బొప్పాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుఅంజద్ అలి, కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కొణతం రాజేష్, నాయకులు గడ్డం వెంకన్న, నిమ్మల వెంకన్న, మిట్టకోల మధు, రమేష్, పవన్ కుమార్, జమిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## డిసిసి వైస్ ప్రెసిడెంట్ అన్నమయ్య రాము ఆధ్వర్యంలో ఘనంగా రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**


ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ అన్నమయ్య రాము యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా నాయకులు మొరిశెట్టి లక్షాది ముఖ్యఅతిథిగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. సర్వోత్తమ్ రెడ్డికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భవిష్యత్తులో ఉన్నతమైన రాజకీయ పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కుంభం రాజేందర్, కొణతం రాజేష్ , కోడి శిరీష శివ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయుభ్ ఖాన్, బైరు వెంకన్న గౌడ్, చెరకు రాము, దైద రవి, అబ్బాస్, సంకటి శ్రీను, నారాయణ చారి, నల్లమద సైదులు, గొంగ్రు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



## ఆడబిడ్డ వివాహానికి 10,000 ఆర్థిక సహాయం అందించిన గోపాల్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆడబిడ్డ వివాహానికి 10,000 ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచాడు దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్ . దేవరకొండ మండలంలోని పర్శా తండా కు చెందిన నేనావత్ సోనీ తల్లిదండ్రులు చనిపోయారు. ఇటీవల వివాహం నిశ్చయమైంది. ఈ విషయమై గన్యా నాయక్ తండ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ తన సోదరుడు సైతం ఆర్థిక సహాయం అందించాడని తాండ పెద్ద మనుషులు తనను సైతం ఆర్థిక సహాయం అందించాలని కోరడంతో వెంటనే స్పందించి వివాహ ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో (ముదిగొండ )కోర్ర తండా సర్పంచ్ రాజేష్ నాయక్ ఆర్ .రవి, పి .శంకర్, శీను, లచ్చు, రవి లు ఉన్నారు.



# బ్రాహ్మణపల్లిలో రేషన్ బియ్యం అక్రమాలు బహిర్గతం

### డీలర్‌పై కేసు, ఈపాస్ యంత్రాలు సీజ్

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా డిండి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పూలదండ బాలాజీ, అదనంగా వాయిల్ కోల్ ఇన్‌చార్జ్ డీలర్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వినియోగదారులకు పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని తిరిగి కిలోకు రూ.15 చొప్పున కొనుగోలు చేసి, ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై డీటీ (సివిల్ సప్లైస్) అధికారి ముబిన్‌కు శనివారం సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీటీ అధికారి, బ్రాహ్మణపల్లి రేషన్ దుకాణంలో స్టాక్‌లో ఎలాంటి వ్యత్యాసాలు లేకపోయినప్పటికీ, వాయిల్ కోల్ మరియు పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద నిల్వలపై దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా రుద్రాయగూడెం మరియు బ్రాహ్మణపల్లి ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం బయటపడింది. రుద్రాయగూడెంలో 23 క్వింటాళ్లు, వాయిల్ కోల్‌లో 55 క్వింటాళు ,, బ్రాహ్మణపల్లిలో 40 క్వింటాళ్లు 20 కిలోల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, ఈపాస్ యంత్రాలను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనపై సంబంధిత డీలర్‌పై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్‌కు వివరాలు పంపించినట్లు డీటీ అధికారి తెలిపారు. ప్రజల కోసం ఉద్దేశించిన నిత్యావసర సరుకులను అక్రమంగా మళ్లించడం తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలపై అప్రమత్తంగా ఉండి, సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.





# బాబు జగ్జీవన్ రావు గారి జీవితం అందరికీ ఆదర్శం. గ్రామపంచాయతీలో బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి వేడుకలు నిర్వహించిన

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 05**

మునగాల: మండలపరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. మాట్లాడుతూ,ప్రముఖ స్వతంత్ర సమరయోధులు. సంఘసంస్కర్త సామాజిక ఉద్యమ శిఖరం. దళిత జాతి అభ్యున్నతి కోసం అనుక్షణం పరితపించిన. గొప్ప రాజకీయ రాజనీతిజ్ఞులు. బాబు జగ్జీవన్ రావ్ గారని. వారు అతి చిన్న వయసులోనే. ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారని దేశంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘంగా. పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి సరికొత్త. రికార్డు సృష్టించారని. 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా వివిధ శాఖలు నిర్వహించి. చరిత్ర సృష్టించారని. భారతదేశంలోనే మొట్టమొదటి దళిత నాయకుడిగా అత్యంత ప్రాధాన్యత కలిగిన భారతదేశ ఉప ప్రధాని పదవిని అధిరోహించిన. రాజకీయ అపర చాణక్యులని. ప్రధాని పీఠాన్ని అధిరోహించాల్సిన సమయంలో కొన్ని అనివార్య కారణాల వల్ల. తృటిలో. ఆపదవిని. అధిరోహించక పోయిన. ఆ పదవికి పూర్తి స్థాయి అర్హులని. నేటి తరం రాజకీయ నాయకులు. ముఖ్యంగా యువత బాబు జగ్జీవన్ రావు గారిని. ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ. వారి జీవితాన్నే స్ఫూర్తిదాయకంగా తీసుకోని. ముందుకు వెళ్లాలని. అదే మనం వారికిచ్చే గౌరవం ఘననివాళులు అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్, పంచాయతీకార్యదర్శి వెంకటేశ్వర్లు. దళితనాయకులు. యువత రేవూరి బాబు. కిన్నెర శ్రీను,మీసాల రామ్మూర్తి. కిన్నెర హరీష్. వెంకీ. మనోజ్ గ్రామపెద్దలు వీరబోయిన వెంకన్న..వీరబోయిన వినోద్. చెర్వుపల్లి లింగయ్య .కేశబోయిన నాగరాజు. అల్లి చిన్న వెంకయ్య . చిన్న వెంకటేశ్వర్లు .చుక్కయ్య, షేక్ మన్సూర్ అలీ. బొమ్మ వీరబాబు, నాగయ్య. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కలకోవ గ్రామఅంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు 119 వ జయంతి వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 05**

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మాజీ ఉప ప్రధాని సామాజిక వేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, అన్నారు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా ఆదివారం కలకోవ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వేరో కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్ అధ్యక్షతన, బాబు జగ్జీవన్ రావ్119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈసందర్భంగా మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, బీఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి మాతంగి ఏసుబాబు, లు మాట్లాడుతూ,తన చిన్నతనంలో అంటరానితనాన్ని గురై వివక్ష పైన తన చదువుతున్న పాఠశాలనే పోరాటం ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు కలకత్తా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకొని ఆయన గాంధీ ప్రభావంతో ప్రత్యక్ష స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నాడు సుదీర్ఘ కాలం పాటు ప్రజా ప్రతినిధిగా కేంద్ర మంత్రిగా కార్మిక వ్యవసాయ రవాణా రక్షణ మంత్రిత్వ శాఖలో పనిచేసే పదవికి వన్నెతెచ్చిన మహానుభావుడని ఆయన కొనియాడారు ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు,ఈకార్యక్రమంలో చిర్రా గణేష్,మునగలేటి వెంకటేష్, బచ్చలకూరి సత్యం, పడిసిరి నరసింహారావు, చిర్రా ప్రదీప్, చిర్రా వెంకటేశ్వర్లు, చిర్రా విక్రం, పాతకోట్ల గోవర్ధన్, బొడ్డుపల్లి నికేష్, వివేక్, భరత్, గోపి, తదితరులు పాల్గొన్నారు,



# సామాజిక విప్లవకారుడు మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్119 వ జయంతి వేడుకలు మాజీ ఎంపీపీ జడ్పిటిసి కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 05**



మునగాల: మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో,మాజీ ఉప ప్రధాని సామాజిక వేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జీవితం నేటి తరానికి ఆదర్శం అని మునగాల మాజీ ఎంపీపీ జడ్పిటిసి ములకలపల్లి రాములు అన్నారు, జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా ఆదివారం కొక్కిరేణి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ,తనచిన్నతనంలో అంటరానితనాన్ని గురై వివక్ష పైన తన చదువుతున్న పాఠశాలనే పోరాటం ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు కలకత్తా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకొని ఆయన గాంధీ ప్రభావంతో ప్రత్యక్ష స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నాడు సుదీర్ఘ కాలం పాటు ప్రజా ప్రతినిధిగా కేంద్ర మంత్రిగా కార్మిక వ్యవసాయ రవాణా,రక్షణ మంత్రిత్వ శాఖలో పనిచేసి పదవికి వన్నెతెచ్చిన మహానుభావుడని ఆయన కొనియాడారు ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు,ఈకార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లాఉపాధ్యక్షులు నందిగామ సైదులు, నందిగామ రాములు,నందిగామ చిన్న రాములు,గల్లా సుధాకర్ ఇంటూరు హుస్సేన్,గ్రామఅంబేద్కర్ యూత్ నాయకులు ములకలపల్లి కార్తీక్, మిట్టగడుపుల రాజకుమార్, ములకలపల్లి వసంత్,ఉదయ్ కుమార్, వట్టేపు నాగార్జున, శ్రీనాథ్, అంబేద్కర్, ములకలపల్లి నాగరాజు, వట్టేపు చిన్న సైదులు, వట్టేపు చిన్న కోటయ్య, మిట్టగడుపుల సైదులు,రాంపంగి లక్ష్మయ్య, మంద శ్రీరాములు, మంద గోవిందు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పసునూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త/ఏప్రిల్ 5/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

నాంపల్లి మండలం పస్నూర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కాశీమళ్ల గోవర్ధన్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఎన్నో సంస్కరణలు చేశాడని, భారతదేశ మొదటి ఉప ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గం, జిల్లా బిసిజేఏసీ నాయకులు రాగిపని ధనుంజయ చారి, వీరమళ్ళ సందీప్,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి చెట్టుపల్లి సురేష్, మహేష్, కాశిమల్ల చంద్ర శేఖర్, ఆకారం లచ్చాయ తదితరులు పాల్గొన్నారు




# రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ యూత్ లీడర్ భరద్వాజ్

**గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్5:**



మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ యూత్ లీడర్ దోర్నాల భరద్వాజ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గట్టుపల్ మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. మునుగోడు నియోజకవర్గం ప్రజల సంక్షేమ లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే విద్య,? వైద్యం తో పాటు ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతగానో శ్రద్ధ చూపుతున్నారని ప్రజలకు వారు చేస్తున్న సేవలను కొనియాడారు. నూతన మండలం గా ఏర్పడిన గట్టుపల్ మండలం పూర్తిగా అభివృద్ధి చెందాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించారు. అనంతరం తెరటుపల్లి పెద్దమ్మ గుట్ట పైన కొలువుతీరిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకొని ఎమ్మెల్యే కు మంత్రి పదవి దక్కాలని ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పెనుయేలు చర్చీలో ఘనంగా ఈస్టర్ పండుగ

## యేసుసిలువపై మరణం ఎంతో పవిత్రమైనది

## పాస్టర్ బిషప్ డాక్టర్ జై సుదర్శనం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 05**

మునగాల:మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెనుయేలు చర్చిలో ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానం గురించి క్లుప్తంగా వివరించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం యేసు పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని చర్చిలలో ఉదయం 4 గంటలకే కొవ్వొత్తులు వెలిగించి ఇండ్ల వద్ద నుండి "మనయేసు లేచెను, మనకెంతో ఆనందం" అంటూ కీర్తనలు పాడుచూ చర్చిల్లోకి వెళ్లి స్తుతించారు. అంతేగాక యేసు శిలువపై మరణం ఎంతో పవిత్రమైందని అన్నారు. శిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె జె సామ్యూల్ సన్, సంఘపెద్దలు కె.రాజు, కరుణమ్మ, కరుణాకర్, సువార్తరాజు, కె. ఉపేందర్, నిరీక్షన్, సంతోషమ్మ, తబిత, రాహెలమ్మ, తిరపమ్మ, ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఈస్టర్ యేసు క్రీస్తు సమాధి గెలిచిన రోజు

## యేసు క్రీస్తూ సమాధి ఒక్కటే ఖాళీ నేటికీ సజీవ సాక్షం

## బిషప్ దుర్గం ప్రభాకర్

## బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సూర్యాపేట 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ ప్రార్ధన మందిరం లో ఘనంగా ఈస్టర్ ఆరాధనా కార్యక్రమం బేతెస్థ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) నిర్వహించగా ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఈ ఉపవాస దినాలలో బైబిల్ ను పూర్తిగా చదివిన నలుగురు సంఘ సభ్యులకు మెమోంటో బహుకరించడం జరిగింది. అనంతరం క్రీస్తు బోధనలు చేస్తూ పునరుత్థానాన్ని మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారనీ కేధలిక్కులు పెంతుకోస్తులు లూధరన్ బైబిలు మిషను వారు జరుపుకునే శిలువధ్యానాలు భస్మ బుధవారం తో ఆరంభమై ఈస్టర్ రోజుతో ముగిస్తుందనీ పవిత్ర బైబిల్ యేసుక్రీస్తు పునరుత్థానానికి దారితీసిన సంఘటనలను వివరిస్తుందనీ విశ్వాసులకు గొప్ప, శక్తివంతమైన ఈస్టర్ గుడ్ ఫ్రైడే రోజున యేసుక్రీస్తు శిలువ వేయడంతో ప్రారంభమవుతుందనీ అప్పుడు అతను తన ఆత్మను విడిచిపెట్టి మరణించి తిరిగి మూడో రోజు సమాధినుండి లేవడం జరిగిందనీ చెప్పారు. యేసు క్రీస్తు సమాధి చూడటానికి వచ్చిన స్త్రీలకు రాయి దొర్లినట్లు, సమాధి ఖాళీగా ఉందని వారు కనుగొన్నారని, అకస్మాత్తుగా ఇద్దరు



దేవదూతలు వారికి కనిపించి మీరు చనిపోయినవారిలో జీవించి ఉన్నవారి కోసం ఎందుకు చూస్తున్నారు? అతను ఇక్కడ లేడు, అతను లేచాడు!" (లూకా 24:5-6) అని చెప్పడం జరిగిందనీ అన్నారు. అత్యంత ప్రసిద్ధ ఈస్టర్ శ్లోకం, "క్రీస్తు ప్రభువు ఈ రోజు లేచాడు", ప్రపంచంలోని అనేక చర్చిలలో పాడతారు మతపరమైన ఆచారాలతో పాటు ఈస్టర్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు గొప్ప ప్రాముఖ్యత యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం దాని ఆశ కొత్త జీవితం యొక్క సందేశం ప్రతిచోటా విశ్వాసులకు ఓదార్పు ప్రేరణ యొక్క మూలం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో రాజు,తీతు, అబ్రాహాము, బాబు,రమేష్, యేసుపాదం, వెంకన్న, సురేష్, లాజర్, ఉపేందర్, కిరణ్, జానయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

## "యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మహనీయుల చరిత్ర గల బుక్స్ చదవాలి"

## "రైతుసంఘం తెలంగాణరాష్ట్ర ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు"

## యువతమహనీయులను స్మరించుకోవడం నేటి సమాజంలో ఎంతో అవసరత ఉన్నది

## గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 05**

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది, ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా పడిసిరి నరసింహారావు నిర్వహించడం జరిగింది.ఆ తర్వాత సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు మాట్లాడుతు, బాబు జగ్గజీవన్ రామ్ భారతదేశం లో ఉన్న అన్ని వెనుకబడిన జాతుల గురించి పోరాడిన వ్యక్తి అని దేశంలో ఎక్కువ కాలం మంత్రి గా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి.. అని దేశ ఉప ప్రధానిగా చేసిన మహనీయులు అని దళితులకు వెనుకబడిన తరగతులకు ఓటు హక్కు కోసం ఎన్నో ఉద్యమాలు చేసారు, అని బుర్రి శ్రీరాములు అన్నారు,ఈనాటి యువత మంచి వైపు కి కాకుండా చెడు వ్యసనాల వైపు తప్పు దారి పడుతున్నారు అందుకని మహనీయుల చరిత్ర బుక్స్ ఎక్కువగా చదవాలి అని ఆయన అన్నారు.ఆ తర్వాత. గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతు, మహనీయులను స్మరించు కోవడం నేటి సమాజంలో ఎంతో అవసరత ఉన్నది అని యువత ఎక్కువగా మహనీయులు



ఆదర్శలు తీసుకోని ముందుకు పోవాలి అని సర్పంచ్ మండవ వెంకటాద్రి అన్నారు, తర్వాత యువత నుండి చిర్రా శ్రావన్ మాట్లాడుతు, సమాజం లో వెనుకబడిన జాతుల మీద జరుగుతున్న దాడులు దౌర్జన్యాల మీద మాట్లాడారు... బాబు జగజీవన్ రామ్ లాంటి ఎందరో యువతకు ఆదర్శం అని చిర్రా శ్రవణ్ అన్నారు... యువతల్లో పోరాడే తత్వం రావాలి అని ఆయన అన్నారు.. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శులు కాసాని ముత్తయ్య. పడిసిరి. నరసింహారావు,బుర్రి బాబు, మండవ జ్యోతి బాబు,చిర్రా. ప్రవీణ్. పాటకోట్ల విజయ్,బుర్రి నాగేశ్వరావు,బెల్లంకొండ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల్లో సీఎం ఫోటో ఉండాల్సిందే

## అదే లక్ష్యంతో క్యాంప్ ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించాం

## క్యాంపు కార్యాలయం కేసీఆర్ సొంత ఆస్తి కాదు

## సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూశీకుంట అక్షారెడ్డి

**గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 05, నీలగిరివార్త:**

ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో ఉండాలనేది ప్రభుత్వ జీవోలు చెప్తుండగా, అదే లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయం కేసీఆర్ సొంత ఆస్తి కాదని, ప్రభుత్వ నిధులతోనే ఆ భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ఎస్ భవన్ గా, సొంత ఆస్తి లాగా, వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నట్లు ఆరోపించారు. శాంతియుతంగా, గొడవలకు అవకాశం లేకుండా, గాందేయ మార్గంలో రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే కేసీఆర్ చిత్రపటానికి ఎలాంటి నష్టం చేయకుండా, ఆయన ఫోటోకు ఎదురుగా సీఎం ఫోటో బిగించినట్లు పేర్కొన్నారు. కాగా స్రందున తాము స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని, సమస్యలు పరిష్కరించని, ప్రభుత్వ సొమ్ము వేతనంగా పొందుతున్న ఎమ్మెల్యే కేసీఆర్ ను తొలగిరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తుండగా, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. క్యాంపు ఆఫీసు నిర్మించి ఏడేండ్లు దాటుతున్నప్పటికీ కేసీఆర్ అడుగు పెట్టిన దాఖలాలు లేవని, ఆయన ఇప్పటికైనా తన ఆఫీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో సైతం ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందించే ప్రయత్నం చేయగా, కేసీఆర్ అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. ఆయన గజ్వేల్ అభివృద్ధి కోసం క్యాంపు కార్యాలయానికి వస్తే సహకరించడానికి సిద్ధంగా ఉండగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కు తప్పకుండా గౌరవిస్తామని ఆంక్షా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు నర్సింహారెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి సమీర్ అస్గర్ కొడకండ్ల బాలు, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు,ఏప్రిల్ 5,నీలగిరివార్త:**

భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు.




# సర్వమతాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

## ఎమ్మెల్యే జిఎంఆర్

## 36 లక్షల రూపాయలతో గుమ్మటాలకు ప్రహారీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన..

**పటాన్చెరు,ఏప్రిల్ 5,నీలగిరివార్త**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సర్వ మతాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడ మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చారిత్రక గుమ్మటాల పరిరక్షణ కోసం 36 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పురాతన దేవాలయాలు, మసీదన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ . ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీ రాజ్, లియాకత్ అలీ, బాబా సెట్, అజ్మత్, వాజీద్ అలీ, హమీద్, ఆషమ్, ఇర్షాద్, ఇమ్రాన్, మొయిన్, చందు, శ్రీ రాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్..నున్నా రవికుమార్

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు దళిత బాంధవుడు సమతా వాది సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా వారిని స్మరిస్తూ వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొండా హర్ష, బీజేవైఎం మండల అధ్యక్షుడు తంగెళ్ల సతీష్, సీనియర్ నాయకులు కాలింగ్ వెంకటేశ్వర్లు పోతనబోయిన శేషగిరి, గోపి సూరేపల్లి ప్రసాద్ ప్రసాదు మరికొందరు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు...



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని శాంతినగర్ సెంటర్ నందు మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ టి .వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టు పాక ప్రభాకర్ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు సింగారపు చిరంజీవి మాదిగ మరియు దాసారపు సారన్న మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాదిగ రాజకీయ పోరాట సమితి టి వరంగల్ జిల్లా ఇన్చార్జి దాసారపు సారన్న మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖులు. ఆయన జయంతి సందర్భంగా మనం ఆయన జీవితం, సేవలను స్మరించుకోవడం మాత్రమే కాదు, ఆయన చూపిన మార్గంలో నడవడం కూడా మన బాధ్యతగా భావించాలి.బాబు జగ్జీవన్ రామ్ గారు 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయనకు చదువుపై ఆసక్తి, సమాజంపై చైతన్యం ఉండేది. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను చూసి, వాటిని ఎదుర్కొనే ధైర్యం ఆయనలో పెరిగింది. విద్యార్థి దశలోనే సమానత్వం కోసం పోరాడిన ఆయన, తరువాత స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్నారు.స్వాతంత్ర్యం తరువాత కూడా ఆయన ప్రజాసేవలో అంకితభావంతో పనిచేశారు. ఆయన పార్లమెంటులో దాదాపు 40 సంవత్సరాల పాటు సేవలందించి, అనేక కీలక పదవులను నిర్వహించారు. కార్మిక, రక్షణ, వ్యవసాయ వంటి ముఖ్య రంగాల్లో ఆయన చేసిన కృషి దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడింది. ముఖ్యంగా, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ప్రయత్నాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.బాబు జగ్జీవన్ రామ్ జీవితంలో ముఖ్యమైన విషయం ఆయన సాదాసీదా జీవనం ఉన్నతమైన ఆలోచనలు. అధికారంలో ఉన్నప్పటికీ, ఆయన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారు. ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయి. ఆయన 119వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనను స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి పెండ్యాల అనిల్ కుమార్ న్యాయవాది సింగారపు చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యకులు. జై జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల స్వరాజ్ మాదిగ .పెండ్యాల కొంరయ్య మాదిగ మంద రమేష్ మాదిగ దేవునూరి రవి మాదిగ . జన్ను వేణు మాదిగ మెరుగు వెంకన్న తాండ్ర హరీష్ జన్ను అయిత అనిల్ కుమార్ మాదిగ అశోక్ ఇనగాల ఐలయ్య చిర్ర అర్జున్ ప్రజలు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి సేవ చేయాలని పిలుపునిస్తున్నారు. అలాగే, ఆయనకు భారత రత్న పురస్కారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ముగింపుగా, బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది కష్టాలు ఎంత ఉన్నా, న్యాయం కోసం, సమానత్వం కోసం పోరాడితే సమాజంలో మార్పు సాధ్యమే. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా మనం ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది.

# వరంగల్ లో మరో డొక్కా సీతమ్మ.

## వరంగల్ రైల్వే స్టేషన్ లో ఆకలి తో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకుంటున్న.

## బైరబోయిన సరోజన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పురాతన కాలంలో డొక్కా సీతమ్మ ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి పేరు గడించినట్లే, నేటి సమాజంలో బైరబోయిన సరోజన అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. ఖిలా వరంగల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆమె, పేదవారికి, అనాథలకు, దారిలో వెళ్లే అవసరమైన వారికి ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా సహాయం చేస్తూ అందరి మనసులను గెలుచుకున్నారు.ఈ రోజు మధ్యాహ్నం వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో అనాథలకు డైలీ కూలీలకు భిక్షాటన చేసే వారికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.సరోజన హృదయం దయతో నిండి ఉంటుంది. ఎవరు ఆకలితో ఉన్నారని తెలిసినా, వారు ఆమె ఇంటి వద్దకు వచ్చినా, ఆమె ఎప్పుడూ ఖాళీ చేతులతో పంపించదు. తన సామర్థ్యానికి తగ్గట్టుగా అన్నదానం చేస్తూ, అవసరమైన వారికి ఆహారం అందించడం ఆమె నిత్య కర్తవ్యంగా మార్చుకున్నారు.సమాజంలో స్వార్థం పెరుగుతున్న ఈ రోజుల్లో, సరోజన సేవలు ఒక వెలుగుదీపంలా నిలుస్తున్నాయి. ఆమె చూపుతున్న మానవత్వం, సేవా భావం యువతకు ప్రేరణగా మారుతోంది. డొక్క సీతమ్మ అడుగుజాడల్లో నడుస్తూ, బైరబోయిన సరోజన ఖిలా వరంగల్ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

మొత్తంగా చెప్పాలంటే, బైరబోయిన సరోజన నేటి కాలంలోని "మరో డొక్క సీతమ్మ"గా ప్రశంసలు అందుకుంటున్నారు.



## వరంగల్ నగరంలో ఘనంగా.

# మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కొండా దంపతుల నాయకత్వంలో కొండా దంపతులు ఆదేశం మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ప్రతి డివిజన్లో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారుమాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మరియు కాంగ్రెస్ నాయకులు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని దేశాయిపేట లోని జంక్షన్ లో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినట్లు అన్నారు వారు భారత దేశంలో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డ గొప్ప నేత అని అన్నారు వారి ఆశయాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ రోజు 13.డివిజన్ దేశాయిపేట్ లోని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మోరలీధర్ రావు ఆదేశాల మేరకు తెలంగాణా దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలోటీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మీసాల ప్రకాష్ ముఖ్య అతిధిగా విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మీసాల ప్రకాష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు



సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం.అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977-79). , అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, మబ్బు ప్రవీణ్, క్యాతం రవీందర్, బొట్ల ప్రసాద్ జన్ను పూర్ణ ప్రసన్న పొగాకు రామకృష్ణ, పోగుల రాముడు, కొత్తూరి యాకేందర్, సిలువేరు నగేష్, దార సునీత, జన్ను రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం, పద్మశాలి సంక్షేమ ట్రస్టు, అనుబంధ సంఘాల కార్యక్రమంలో.

## పాల్గొన్న వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అనుబంధ సంఘాల ఆధ్వర్యం లో కరీంనగర్ పట్టణం లోని పద్మశాలి కల్యాణ మండపం లో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ చైర్మన్లు, కార్పోరేటర్ లు కౌన్సిలర్ లు కరీంనగర్ జిల్లా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుంటుక రూప సిరిసిల్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, మంథని మున్సిపల్ చైర్మెన్ వోడ్నాల శ్రీనివాస్ ధర్మపురి మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగ లక్ష్మీ రాయికల్ మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ పి ఆర్ టి యు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనే శ్రీనివాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్ ఎస్ఈ కరీంనగర్ ఎన్ పి డి సి ఎల్ రాపేల్లి రవీందర్ అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు గోరంటాల శాంత మెతుకు సత్యం, వాసాల రమేష్ దాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తూర్పుకోటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ.

## యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి.

## 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఖిల్లా వరంగల్ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రతిష్టాపన కోసం తూర్పుట ఆదర్శనగర్ కాలనీ పెద్దలు యువత ఆధ్వర్యంలో తూర్పుకోట హనుమాన్ గుడి జంక్షన్ లో భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాజీ సింగిల్ విండో చైర్మన్ అచ్చ వీరేష్ బాబు, శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్ లు వివిధ పార్టీల నాయకులు తూర్పుకోట గ్రామ ముఖ్యులు వివిధ కులాల పెద్దలు పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ సువర్ణ సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను నేటి యువత పాటించి సమాజంలో అభివృద్ధిలో ముందుండాలని కులమత ప్రాంతాలకు వ్యతిరేకంగా భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యంగా యువత అంబేద్కర్ గారి స్ఫూర్తితో అధ్యయనం చేసి ఆదర్శంగా నిలవాలని సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోదించాలని కోరారు గంజాయి మద్యం జూదం వంటి వాటికి దూరంగా ఉండి మంచి చదువులు చదివి సమాజాభివృద్ధిలో ముందుండాలని కోరారు. అలాగే మాజీ సింగిల్ విండో చైర్మన్ అచ్చ వీరేష్ బాబు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, వివిధ పార్టీల నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంగారబోయిన విజయ్, ఎం సిపిఐ యు జిల్లా నాయకులు నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, సంగారబోయిన చందర్, బెడద వీరన్న, హర్షం రాంబాబు, వనపర్తి ధర్మరాజు, వనపర్తి కరుణాకర్, సీరబోయిన వాసుదేవ్, సంగారబోయిన ఉమేష్, టిడిపి నాయకులు బేర సాంబయ్య, సిపిఎం డివిజన్ నాయకులు తగరపు వేణు, సిపిఐ జిల్లా నాయకులు గన్నారపు రమేష్ లో అంబేద్కర్ గొప్పతనం గురించి మాట్లాడడం జరిగింది.కార్యక్రమంలో బిళ్ల రవి సార్,



బంగారు శ్రీనివాస్, అల్లం కేశవరాజు, బులుగడ్డ శ్రీనివాస్,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు గొర్రె శేఖర్, బరిగల ప్రభాకర్, బరిగల రవీందర్, అంబేద్కర్ విగ్రహ దాత మైదం ప్రభాకర్, కోడూరు యాకుబ్, బిల్లా కిషోర్, కలకట్ల కుమార్, మాదాసు మధు, మైదం లత, అభిషేక్, సాంబయ్య, పెసర కుమార్, ఆటో అధ్యక్షులు చుక్క రాజు, కిరణ్, భేర వేణు, ప్రతాప్ రాజమల్లు మైదం ప్రకాష్ లతో పాటు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ యూత్ జన్ను రాజు, గన్నారపు రాజేష్, కలకోట్ల కరుణాకర్, బరిగల విక్రం, అరూరి క్రాంతి, గన్నారపు అన్వేష్, గుండేటి మధు, మిద్దపాక రాకేష్, గన్నారపు ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# వైభవంగా నాలుగవ రోజు శ్రీ గోవిందరాజుల స్వామి గుట్టరథోత్సవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల స్వామి వారి పెద్ద రథోత్సవం నాలుగవ రోజు చివరి అంకానిక్కి చేరుకుంది ,తీర్థంతో అర్చక స్వాములు వద్దనుండి స్వామి వారికి స్వాగతం పలుకగా చిన్న రథంతో దోపోత్సవం చేసి రధాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో ముందుకు నడిపించారు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి రథోత్సవం ఎంతో వైభవోపేతంగా పురవీధుల గుండా కొనసాగి ఈరోజుతో రధశాల వద్దకు చేరుకుందని దీనికి సహకరించిన ముదిరాజ్ రథసారదులకు కరెంటు శాఖ వారికి, మున్సిపల్, పారిశుద్ధ్య సిబ్బందికి ,మహిళలకు, యువకులకు, దాతలకు, పుర ప్రముఖులకు ,పురజనులకు, ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమం మార్కెట్ బొడ్రాయి, జారాతివాడ, గౌన్లవాడ, గుండ్రుల వాడ, బండి నారాయణ వీధుల మీదగా గమ్యం చేరుకుంది ,ఈ కార్యక్రమంలో కొమ్ము రాజకుమార్, నరసింగాగరావు ,ముదిరాజ్ రథసారథులు పరిషత్ శ్రీనివాస్, ఆదినారాయణ, యాట ప్రతాప్, కార్తిక్, వన్నల వేణు, రాజు ,సాగర్ ,రమేష్, రాజు, నర్రా సత్యం, మాధవ్, శివ, రాజేష్ ,కూరాకుల అరుణ్, సత్యం ,నవీన్, బల్సుకురి గోపి, క్రాంతి, రంజిత్, రాజేందర్, గణేష్, జాంగో, భాస్కర్, సంతు, గుండ్ర చందర్, గణేష్ ,చిన్నోడు, సంగినేని దేవేందర్ ,శివ ,చిరు, సమ్మయ్య, జగన్ ,దిలీప్, జూల వినోద్, రణవీర్, అంబాటి రాజేందర్, సూరయ్య, రమేష్, రాజశేఖర్, చింతాకులు రాజకృష్ణ, భీష్ కుమార్, మహిళలు ధనలక్ష్మి ,అరుణ, వాణి ,శ్రీదేవి ,మంజుల ,స్వాతి, సరిత ,లక్కీ ,మౌనిక ,జ్యోతి, కళమ్మ, రజిని, సుమలత, సిరుపట్ల శ్రీకాంత్ ,జగన్, రమేష్ ,పోలేపాక రవికుమార్, బండి నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో.

### హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లో నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో.

# పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో ముఖ్యమని, ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురూ హనుమంతు, వాకర్ల, సైకిల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# 13వ డివిజన్లో ఘనంగా 119వ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ప్రముఖ దళిత నాయకుడు సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నేత బాబుజి గా పిలువబడే బాబు జగ్జీవన్ రావు జన్మదిన పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో 13వ డివిజన్ లో గల, ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ క్రాస్ దగ్గర ఉన్న అతని విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షులు వెలిగేటి రవికుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ తను చేసిన కుల నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్ ని దళిత బహుజన సమాజం మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆదివాసి జాగృతి అధ్యక్షులు మానుపాటి రమేష్ వరంగల్ జిల్లా ఆదివాసి జాగృతి అధ్యక్షులు కేతిరి సంతోష్ కుమార్, గణేష్,మురళి, ఏ. సంతోష్, ముఖ్య జాగృతి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు.

## పాల్గొన్న 40 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్తర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

40 వ డివిజన్ ఎస్సీ కాలనీ సాల్వేషన్ గాస్పాల్‌చర్చ్ ఫౌండర్ పాస్టర్ కుమారస్వామి అధ్యక్షతన మాట్లాడుతూ ఈస్టర్ పండుగ అనేది క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినంగా భావించబడుతూ, యేసుక్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకునే రోజని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్తర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాదాయ,ధర్మదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు మీ సాల్వేషన్ గాస్పాల్ చర్చికి 20 లక్షల రూపాయలు ఫండింగ్ ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం నుండి విడుదల చేయడం జరిగిందని శుభవార్తను తెలియజేస్తూ దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు ని ప్రశంసిస్తూ ఈస్టర్ పండుగ శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదవ బ్లాక్ ఇన్‌చార్జ్ పాల. కుమారస్వామి (రవి) ఈస్టర్ పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు మన జీవితాలకు మార్గదర్శకాలు కావాలని సూచించారు. పేదల సేవ, పరస్పర సహకారం వంటి విలువలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు. చివరగా అందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట సతీష్ మరియు చర్చి విశ్వాసులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర హౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన.

## వరంగల్ కొత్తవాడ చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం కొత్తవాడ చెందిన చేనేత సొసైటీ ప్రతినిధుల బృందం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాదులో కలవడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. చేనేత పరిశ్రమకు సంబంధించిన బెడ్ షీట్లు కార్పెట్లు తదితర వస్తువులు టెండర్ ద్వారా కాకుండా నేరుగా నేరుగా సొసైటీల నుండి కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో చేత కార్మికులు అధైర్యపడకూడదని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతున్నదని, చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, కార్యదర్శి గోరంటల రాజు, చేనేత సొసైటీ ప్రతినిధులు, ఎలగం భద్రయ్య, మెరుగు చిన్న కొమురయ్య, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, దువ్వెల రాజేందర్, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోడూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు ల, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# అనంతపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డా.. శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక బాబు ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులుఐతం అంజయ్య స్వర్గం కిరణ్ కంబాల లక్ష్మీ మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ జోగినిపల్లి ప్రవీణ్ అంగన్వాడి టీచర్ లత ప్రజలు తదితరులు ఉన్నారు.



# వేములవాడలో భీమేశ్వర స్వామి దర్శించుకున్న టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన సీఎండీ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసియల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా సీఎండీ వినయంతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) జి శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.




# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పట్టణ శివారులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, స్వేచ్ఛా సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# కామారెడ్డి విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో విజయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

## - అభినందించిన ఉపాధ్యాయులు

కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో 4 వ చదువుతున్న డి. సాన్వికా గ్రాండ్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిందనీ, తన తరగతిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశిష్ట ప్రతిభ చూపి ఈ విజయాన్ని అందుకుంది.

సాన్వికా సాధించిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదల అంకితభావానికి నిదర్శనం అని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.



# 15 ఏళ్ల నాటి హత్య కేసులో వీడిన మిస్టరీ: తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పోలీసుల పక్కా స్కెచ్: పదేళ్లుగా పరారీలో ఉన్న హంతకుడు కొండపల్లి బుచ్చయ్య రిమాండ్ప్రజ్ఞాపూర్ వద్ద చాకచక్యంగా పట్టుకున్న పోలీసులురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలో 2011 సంవత్సరంలో చోటుచేసుకున్న ఒక దారుణ హత్య కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. 2011లో వేములవాడకు చెందిన కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటనపై అప్పట్లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ పూర్తయి నిందితుడికి శిక్ష ఖరారైనప్పటికీ, బుచ్చయ్య చాలా కాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో గౌరవ న్యాయస్థానం నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సిఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో ఎస్సై రామ్మోహన్ మరియు కానిస్టేబుళ్లు గోపాల్, ఇమ్రాన్ లు ప్రత్యేక నిఘా పెట్టి ప్రజ్ఞాపూర్ వద్ద నిందితుడు బుచ్చయ్యను పట్టుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ నిందితుడి అరెస్టును విజయవంతంగా పూర్తి చేసిన ఎస్సై మరియు సిబ్బందిని సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

### విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం ఆధ్వర్యంలో ఎన్నిక

### నూతన అధ్యక్షులుగా దర్శనాల రాములు చారి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ వేములవాడ సంఘమునకు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది సంఘమునకు అధ్యక్షులుగా దర్శనాల రాములు చారి ప్రధాన కార్యదర్శిగా బాగోజీ ఆంజనేయులు చారి కోశాధికారిగా కాసర్ల కర్ణాకర్ చారి గౌరవ అధ్యక్షులుగా దర్శనాల శంకరయ్య చారి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చందనగిరి గోపాల చారి ముఖ్య అతిథులుగా హాజరైనారు అతిథులుగా వేములవాడ మండల అధ్యక్షులు చందన రవీందర్ చారి సిరిసిల్ల మండల అధ్యక్షులు సనుగుల రవీందర్ చారి కోనరావుపేట అధ్యక్షులు సంకోజి సత్తయ్య చారి బోయినపల్లి మండల అధ్యక్షులు పోలోది జగదీశ్వర చారి నాయకులు సంకోజి రామలింగం సనుగుల నాగభూషణం పుప్పాల దేవయ్య వేములవాడ దుర్గయ్య చందనం జగన్నాథం తిరుపతి రాజు వీరాచారి శ్రీనివాస్ మరియు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు





## చందుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఈరోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మాజీ ఎంపీపీ రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళితులు మరియు కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దళితులు, కార్మికులు మరియు పేద ప్రజలకు హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరణలో పెట్టారని పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఉపసర్పంచి బాసూజీ వేణు వార్డు సభ్యులు నేరెళ్ల రాజేందర్ గొల్లపల్లి హరిబాబు రవీందర్ రెడ్డి ఇస్మాయిల్ గుడిసె రమేష్ లచ్చిరెడ్డి గుడిసె నరసయ్య లింగంపల్లి అంజయ్య లక్కర్స్ మహేష్ తదితరులు పాల్గొన్నారు





## పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

- కరీంనగర్‌లో పద్మశాలి ఉమ్మడి జిల్లా స్థాయి వేడుక
- వేములవాడ కౌన్సిలర్లకు సముచిత గౌరవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లుగా ఎన్నికైన పద్మశాలీలను ఈ సందర్భంగా గౌరవించుకున్నారు. ముఖ్యంగా వేములవాడ పట్టణం నుండి కౌన్సిలర్లుగా ఎన్నికై, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వాసాల లావణ్య డాక్టర్ శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణలను సంఘం నాయకులు ప్రత్యేకంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి ప్రజాప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని వారు ఆకాంక్షించారు. కుల సంఘం అండదండలు ఎప్పుడూ ప్రజాప్రతినిధులకు ఉంటాయని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు కార్యకర్తలు, పెద్దపద్మశాలి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు .

కోటగిరి, ఏప్రిల్ 5, నీలగిరి వార్త ప్రతినిధి.

బాన్సువాడ పట్టణం స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆదివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి , ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు.



## చంద్రగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డా.. శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఉప సర్పంచ్ ఈర్నాల రాజు, వార్డు సభ్యులు పూసాల సంతోష్ ప్రజలు తదితరులు ఉన్నారు.



## సుద్దాల గ్రామంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆదివారం రోజున సీయోను ప్రార్థన మందిరం లో ఈస్టర్ డే వేడుకలు ఘనంగా జరిగాయి క్రైస్తవుల ముఖ్యమైన పండుగలలో ఒకటి ఈస్టర్ డే.యేసు ప్రభువు మరణాన్ని జయించిన రోజు పునరుత్తనుడై తిరిగి లేచిన దినము .సమస్త మానవాళి కొరకు సిలువలో మరణించి 3వ రోజున మృత్యుంజయుడై తిరిగి లేచినాడు.ఆయన యొక్క జననము ఆయన యొక్క మరణము మరియు ఆయన యొక్క పునరుత్తనము చరిత్ర లో చెరిగిపోని ముఖ్యమైన సంఘటనలు గా నిలిచాయి.ఆయన పునరుత్తన వేడుకలను ఘనంగా సుద్దాల గ్రామం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ స్వామిదాసు.ప్రేమ్ దాస్ అనిల్.దేవానందం.కాంతయ్య.దేవయ్య సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు







## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇన్‌చార్జ్ ఈఓ బాధ్యతలు స్వీకారం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈఓ అంజనారెడ్డి ని ఇన్‌చార్జ్ ఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈఓ అంజనా రెడ్డి ని ఇన్‌చార్జ్ ఈవోగా నియమిస్తూ ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇన్‌చార్జ్ ఈఓగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అనంతరం అంజనా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు తరువాత ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి శ్రావణ్ కుమార్ శేషవస్త్రం మరియు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈవో చాంబర్‌లో అంజనారెడ్డి ఇన్‌చార్జ్ ఈవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు మరియు వేద పండితులు పాల్గొన్నారు.







# ఆర్కతల గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి జరుపుకున్న

## అర్కతల గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జరుపుకుంటారు స్వాతంత్ర సమరయోధులు దేశ మాజీ ఉప ప్రధాని దళిత నాయకుడైన ఆయనను బాబూజీ అని పిలుస్తారు 198లో ఏప్రిల్ 5న బీహార్ లో జన్మించిన ఆయన అనుగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడారు. భారత స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త దేశం యొక్క మొదటి మంత్రివర్గంలో అత్యంత పిన్న వయసుకుడైన మంత్రి ఆయన చేసిన ముఖ్యమైన పదవులు రక్షణ మంత్రి ఉప ప్రధాని కార్మిక మంత్రి. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటారు. జగ్జీవన్ రామ్ 1935 లో అఖిలభారత అణగారిన వర్గాల లీగ్ను ఏర్పాటు చేయడంలోక పాత్ర పోషించారు ఆయన చురుకైన రాజకీయ జీవితం 1936 నుండి 1986 వరకు కొనసాగింది అని గ్రామ సర్పంచ్ తెలిపారు. మాజీ జెడ్పిటిసి పోలీస్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంజాయి దేవయ్య, సంపతి బ్రహ్మారెడ్డి, మాలీష్ రామచందర్ రెడ్డి, ఎర్రవల్లి శేఖర్, గొల్ల వెంకట్ రమణ, కుమ్మరి అంజయ్య, సింగపురం రాఘవరెడ్డి, గంజాయి రామచంద్రయ్య, గంజాయి నర్సింలు, గంజాయి జనార్ధన్, గ్రామ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అక్నాపూర్ గ్రామానికి బస్ సర్వీస్ లు పునరుద్ధరించాలి...!!

## సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్,

## చించల్పేట్ సర్పంచ్ అనసూజా అనంతరాములు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ డిపో నుండి అక్నాపూర్,చించల్ పేట్ గ్రామాల వరకు గతంలో మాదిరిగా రద్దు చేసిన బస్సు సర్వీసులను యధావిధిగా పునరు ద్ధరించాలని చించల్ పేట్ సర్పంచ్ జి. అనసూజా అనంతరాములు, అక్నాపూర్ సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ లోని డిపో ఇంచార్జ్ మేనేజర్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అక్నాపూర్ గ్రామానికి పది ట్రిపుల్ వచ్చేది ఇప్పుడు ఉదయం, సాయంత్రం మాత్రమే వస్తుంది.గతంలో మాదిరిగానే అదనంగా మూడు సర్వీస్ లు పొడిగించాలని ఇంచార్జ్ మేనేజర్ కు వినతిపత్రం అందించారు.గతంలో మాదిరిగానే రద్దు చేసిన బస్సు సర్వీసులను పునరు ద్ధరించిన్నట్లయితే విద్యార్థులకు,ఉపాధికోసం వెళ్లే వారికి, అలాగే పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లే వారికి రవాణా సౌకర్యం లేక రెండు, మూడు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బస్ సర్వీస్ లు ఇంతకు ముందులాగా పునరుద్ధరించినట్లయితే అందరికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అలాగే చదువుకునే విద్యార్థులకు బస్సు పాసులు మంజూరు చేశారేకానీ, అందుకు తగినట్లు బస్సులు నడపడం లేదని వాపోయారు. దీంతో విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు సకాలంలో రాలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందిచి మరో మూడు అదనపు సర్వీస్ లు పొడిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అక్నాపూర్, చించల్ పేట్ గ్రామ వార్డు సభ్యులు,నాయకులు, విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు.



# చించల్పేట్ గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి 119వ ఉత్సవాలను జరుపుకున్నారు

## గ్రామ సర్పంచ్ అనసూయ అనంత రాములు

## గ్రామ అధ్యక్షులు పాండురంగ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతిని గ్రామంలో ఎంతో ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని గ్రామ సర్పంచ్ అన్నారు ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక ఆర్థిక అసమాన తల నుండి మానవ అభివృద్ధి సాధించడంలో బాబు జగ్జీవన్ రామ్ తన జీవితం మొత్తం కృషి చేశారు విద్యార్థి దశలోనే పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం కుండలు వెనుకబడిన వర్గాల మీద వివక్షతో అంటరాని వారికోసం అన్ని అణగారిన వర్గాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొండను బద్దలు కొట్టిన బాబు జగ్జీవన్ రామ్ తన తిరుగుబాటు నిరసన తెలియజేశారు జనాభాకు సరిపడా ఆహార ధాన్యాల కొరత ఉండి ఆహార ధాన్యం సరిగా అందుబాటులో లేనప్పుడు హరిత విప్లవంతో వ్యవసాయ సంస్కరణలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.



# పేదల కోసం పోరాడేది సిపిఐ మాత్రమే

## ప్రజా సమస్యలపై పోరాటాలకు సిపిఐకి మద్దతు అవసరం

## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

దేశంలో ప్రజాస్వామ్యం పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీ కి ప్రజలు బలమైన మద్దతు ఇవ్వాలని జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ అగ్రగామిగా నిలిచిందని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకులు జైలు శిక్షలు ఉరితాడులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు స్వాతంత్ర్యం తర్వాత కూడా బ్యాంకుల జాతీయాకరణ, ఎల్ఐసి, రైల్వేలు, విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగాలని డిమాండ్ చేస్తూ ప్రజా ప్రయోజనాల కోసం సిపిఐ పోరాటాలు సాగించిందన్నారు భూ సంస్కరణల కోసం సాగించిన ఉద్యమాల ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి పేదలకు దక్కిందని, "దున్నేవానికి భూమి" నినాదాన్ని కార్యరూపం దాల్చించిన పార్టీ సిపిఐ అని స్పష్టం చేశారు తెలంగాణలో నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ నాయకత్వంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటం చరిత్రాత్మకమని, వేలాది గ్రామాలు విముక్తి పొందాయని తెలిపారు వేలాది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు నోట్ల రద్దు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాల్లో ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు పెరుగుతున్న నిరుద్యోగం, దారిద్ర్యం, రైతుల అప్పులు ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు



చేయాలని దేవాదుల ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతాంగానికి నీరందించాలని డిమాండ్ చేశారు ప్రజా ఉద్యమాలకు బలం చేకూర్చేందుకు సిపిఐకి విరాళాలు అందించి ఆదుకోవాలని బిక్షపతి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఊట్కూరి రాములు కర్రె లక్ష్మణ్ శనిగరపు రాజ్‌కుమార్ కామెర వెంకటరమణ నిమ్మల మనోహర్ తండముండయ్య మర్రి విజయ్ కర్రె లక్ష్మి సూర మొగిలి మాధవరావు గడ్డం లలిత కర్రె రాజు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ డివిజన్ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం వేములవాడ డివిజన్ కమిటీ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళితులు మరియు కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దళితులు, కార్మికులు మరియు పేద ప్రజలకు హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరణలో పెట్టారని పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దుమ్ము ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు బొడ్డు రాములు, అవునూరి ప్రభాకర్, గుండ థామస్, నీరాటి శ్రీనివాస్, ప్యారం లక్ష్మీనారాయణ, బొడ్డు నారాయణ, గసికంటి ప్రభాకర్, గుడిసె మనోజ్ కుమార్, ఎరెల్లి నారాయణ, జింక శ్రీధర్, గుడిసె కరుణకర్, నేదూరి నర్సయ్య, సామర్ల ప్రతాప్, నేదూరి రమేష్, గుడిసె కిషాన్, అవునూరి వెంకటేష్, అరుణ్,







# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేశాభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి.భారతదేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరంలో బాబు జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర విశిష్టమైందని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం వివిధ కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం పోరాడారని వివరించారు.సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు అర్పించారు.

# అణగారిన వర్గాల పాలిట దేవుడు బాబు జగ్జీవన్ రామ్

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్

**దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 05, నీలగిరి వార్త:**

భారత రాజకీయ చరిత్రలో అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం పాటుపడిన మహా వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం దుబ్బాకలో ఆయన విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బాలేష్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజకీయ యవనియకపై ఒక అజేయమైన నాయకుడుగా నిలిచి, ఐదు దశాబ్దాల పాటు భారత పార్లమెంట్లో సభ్యుడిగా దేశ సేవలో తరించారని అన్నారు. చిన్నప్పటి నుండే విద్యార్థి దశలోనే వివక్షను ఎదిరించి, అణగారిన వర్గాలను చైతన్యం చేస్తూ సమాజంలో మార్పు కోసం పరితపించారని అన్నారు.





స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూనే, అణగారిన వర్గాల, దళితుల హక్కుల కోసం పోరాటాలు చేశాడని అన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో 1971లో జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘనవిజయం సాధించడానికి ఆయన అందించిన వ్యూహరచన కారణమని అన్నారు. ఆయన కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనాల చట్టాన్ని తీసుకొచ్చారని ఇది చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. అధికారం అనేది అనుభవించడానికి కాదని ప్రజల సేవ కోసం అని నమ్మి జీవించిన గొప్ప రాజనీతిజ్ఞుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అస్పృశ్యత లేని సమానత్వంతో కూడిన భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని బాలేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దోరగోల్ల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు పల్లె వంశీకృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు మెరుపుల సాయికుమార్ గౌడ్ గంభీర్పూర్ కనకరాజు, నాయకులు గాజుల భాస్కర్ బోయ రాజశేఖర్, మరాఠి బాబు, ఇస్తారుగల యాదగిరి, మోత్కుపల్లి బద్రి, భరత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం' ద్వారా సులభంగా ఇసుక బుకింగ్

## సిద్దిపేట సీపీ సాధన రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, నీలగిరి వార్త:**



సిద్దిపేట జిల్లాలో ఇసుక సరఫరా ప్రక్రియను మరింత పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం "మన ఇసుక వాహనం" పథకాన్ని ప్రవేశపెట్టిందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఇకపై దళారులను ఆశ్రయించకుండా నేరుగా ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక వెబ్ సైట్ను (https://tgmiv.cgg.gov.in) సందర్శించి, అవసరమైన వివరాలతో నమోదు చేసుకుని దరఖాస్తు సమర్పించాలన్నారు. అనంతరం నిర్ణీత రుసుమును ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు తహసీల్దార్ పరిశీలించి, అర్హత ఉన్న వారికి ఇసుక మంజూరు చేయబడుతుందని చెప్పారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే ఇసుక రుసుములు చెల్లించాలని, పూర్తి వివరాలు అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా అధికారిక వెబ్సైట్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.సిద్దిపేట జిల్లా ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కోరారు.

# దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రభానును సన్మానించిన దుద్దెడ అంబేద్కరీయులు





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,నీలగిరి వార్త::**

భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం దుద్దెడ గ్రామంలో ఆయన విగ్రహానికి ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు అందరూ ఆయన 119 వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించి గ్రామములో సామాజిక సమస్యల పట్ల గత 35 సంవత్సరాల నుంచి సేవలందించిన దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బాకి చంద్రబానును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాను మాట్లాడుతూ దళిత దీన బంధువుడు బాబు జగ్జీవన్ రామ్ తన జీవితం అట్టడుగు వర్గాల ప్రజల కోసం కొట్లాడి ప్రజాస్వామ్య యుతంగా, రాజ్యాంగబద్ధంగా ప్రతి వ్యక్తికి సమానమైన హక్కుల అందాలని కొట్లాడి దేశ ఉప ప్రధానిగా సేవలు చేసినటువంటి ఘనత ఆయనదని, ఆయన వివిధ శాఖల మంత్రులుగా ఉండి దేశానికి ఘనమైన సేవలు అందించారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు.

# ఓబీసీ గణన చేయకపోతే కేంద్రంపై యుద్ధమే

## -వేముల మహేందర్ గౌడ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5, నీలగిరి వార్త:**



దేశంలో ఓబీసీల భవిష్యత్తు అందాకారం కాకూడదంటే కేంద్రం వెంటనే కులగణన చేపట్టాలని, లేనిపక్షంలో బీసీ సమాజం కేంద్రంపై యుద్ధం ప్రకటిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిజిటల్ సెన్సెస్ విధానాన్ని మహేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇండ్లలో స్లాబ్ కు ఏం వాడారు? ఇల్లు కూలిపోతుందా? వంటి అనవసర వివరాలు సేకరిస్తున్న కేంద్రం, ఓబీసీల వివరాలను సేకరించడానికి ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలు మాత్రమే తీసి..ఓబీసీలను విస్మరించడం వారిని అణిచివేయడమేనని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆదేశాల మేరకే నడుస్తోందని, అందుకే ఓబీసీల లిస్టును పక్కన పెట్టారని ఆరోపించారు. 'బీజేపీకి హిందువుల ఓట్లు కావాలి కానీ, హిందువుల్లో మెజార్టీగా ఉన్న ఓబీసీల అభివృద్ధి వద్దా?' అని నిలదీశారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, వారి లెక్కలు తేల్చకపోతే రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు ఏలా అందుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొనకపోతే భవిష్యత్ తరాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కి..బీసీలపై సారీ చేస్తున్న అగ్రవర్ణ ఆదిపత్య పార్టీలను కాలగర్భంలో కలిపితేనే బీసీ సమాజానికి మేలు కలుగుతుందన్నారు. ఓబీసీ మేలుకో..నీ రాజ్యం ఏలుకో, ఓట్లు మావే..సీట్లు మావే..ఢిల్లీ పీఠం మాదే అనే నినాదంతో.. బీసీల ఓట్లు బీసీలే వేసుకొని బీసీ రాజ్యాధికారానికి పునాదులు వేయాలని మహేందర్ గౌడ్ బీసీ లోకానికి పిలుపునిచ్చారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల నిర్వహణ.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05: నీలగిరి వార్త::**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ ప్రవీణ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. . జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని



అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత వివిధ నాయకులు పాల్గొన్నారువిద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సంస్కృతిక సారధి కళాకారుల పాటలు ఆవుతులను అలరించాయి. జిల్లా నాయకులు అందరూ పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో చలివేంద్రం ఏర్పాటు

**దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 05,నీలగిరి వార్త:**

దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం తిమ్మాపూర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని తిమ్మాపూర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సర్పంచ్ మాట్లాడుతూ ప్రాణులకు జీవమైన నీటిని అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టెఫ్ సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చలివేంద్రాన్ని గ్రామస్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో టెఫ్ సభ్యులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని వాటికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ బాల్ నర్సాగౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, గ్రామస్థులు రవి, తిరుపతి, జహీర్, సత్తిరెడ్డి, కనకయ్య శ్రీనివాస్ రెడ్డి, కనకరాజు, రంగారెడ్డి, రమేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

